

అనంతపురం డీఎస్పీగా జి.ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం డీఎస్పీగా జి.ప్రసాద్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. 1995 బ్యాచ్‌కు చెందిన కర్నూలు జిల్లా కోయిలకుంట్ల మండలం అడమలకు వాసి ప్రసాద్‌రెడ్డి ఎస్సై, సిఐగా పని చేశారు. అంతేకాకుండా ఎసిబి, ఎపి ట్రాన్స్‌కో విభాగాల్లో కూడా విధులు నిర్వహించారు. అంతేగాకుండా తిరుపతి ఎసిబి సిఐగా పని చేస్తున్న ఆయన పదోన్నతిపై అనంతపురం ట్రాఫిక్ డీఎస్పీగా, కళ్యాణదుర్గం ఇన్‌ఛార్జి డీఎస్పీగా విధులు చేపట్టారు. ఇటీవల చేపట్టిన రాష్ట్రవ్యాప్త డీఎస్పీల బదిలీల్లో భాగంగా అనంతపురం డీఎస్పీగా నియమించారు. ఈమేరకు డీఎస్పీ జి.రాఘవరెడ్డి నుంచి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.



నడిమివంక వద్ద మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగేంద్రకుమార్

వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నగరంలో కురిసిన వర్షాలు, వరదలతో నష్టపోయిన కాలనీ వాసులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. వరద బాధితులను ఆదుకోవాలని, ముంపు కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నగర 2వ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. నడిమివంక దగ్గర ఆజాద్ నగర్‌లో ప్రారంభమైన పాదయాత్ర సుందరయ్య కాలనీ, ఆదర్శనగర్, సుందరయ్య కాలనీల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నాగేంద్రకుమార్ మాట్లాడుతూ నడిమివంకలో తాగునీటి పైపులైను వెంటనే మార్చాలన్నారు. వంకలో పూడికతీత చేపట్టాలని, సైడ్‌వాల్స్ నిర్మించాలన్నారు. సుందరయ్య కాలనీ, ఆదర్శనగర్‌లో వంక మీద ఉన్న బ్రిడ్జిలను వెడల్పు చేసి ఎత్తు పెంచాలన్నారు. వరదలతో నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం అంచనా వేసి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర 2వ కమిటీ కార్యదర్శి ఆర్‌వి.నాయుడు మాట్లాడుతూ వరదలు వచ్చినప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధులు హడావుడి చేసి అరకొర సహాయం చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. వాస్తవంగా వంక ఒడ్డున ఉన్న ప్రతి కుటుంబం రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు నష్టపోయిందన్నారు. చాలా ఇళ్లల్లో టీవీలు, ఫ్రిజ్‌లు తదితర సామగ్రిని కోల్పోయారన్నారు. అధికారులు నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 14వ తేదీన ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర 2వ కమిటీ కార్యవర్గ సభ్యులు ముర్తుజా, గోపాల్, ఎటిఎం.నాగరాజు, ఇర్ఫాన్, కమిటీ సభ్యులు ఓబులేసు, హసీనా, లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, గురురాజు, నరసింహారెడ్డి, ముత్యాలు, నాగభూషణం, అరుణమ్మ, భాగ్యలక్ష్మి, హమాలీ మేస్త్రీలు రంగా, రాము తదితరులు పాల్గొన్నారు.

ఇటుకల బట్టీలో సర్కారు సిమెంటు..!

ప్రజాశక్తి-చిలమత్తూరు

చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీకి వచ్చిన సిమెంట్‌గా గుర్తింపు

గడ్డకట్టిన సిమెంట్ ఇచ్చి ఇటుకలు తీసుకుంటున్నామన్న సర్పంచి

ప్రయివేటు ఇటుకలో బట్టీలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కోసం వచ్చిన సిమెంట్ బస్తాలు కలకలం రేపాయి. గురువారం కర్నాటక రాష్ట్రం బాగేపల్లిలో ప్రభుత్వ సిమెంట్ బస్తాలు దర్శనమిచ్చి కలకలం రేపిన ఘటన మరవక ముందే.. శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ తుమ్మలకుంట నేషనల్ హైవే సమీపంలోని సిమెంట్ ఇటుకల బట్టీలో ప్రభుత్వ సిమెంట్ బస్తాలు ఇటుకల తయారీలకి వినియోగిస్తూ పాత్రికేయుల కంటబడ్డాయి. పక్కనే ఉన్న షెడ్‌లో వందల సిమెంట్ బస్తాలు డంప్ చేసి ఉన్నాయి. సిమెంట్‌ను ఉపయోగించడం ఫొటో తీసుకోగా గమనించిన నిర్వాహకులు అలర్ట్ అయ్యారు. ఈ విషయంపై ప్రజాశక్తి మండల పరిషత్ అధికారిని వివరణ కోరగా సంబంధిత అధికారులను పంపుతామని చెప్పారు. మండల ఇంజినీర్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకునే సరికి షెడ్‌లో ఉన్న సిమెంట్ మాయం చేసినట్లు తెలుస్తోంది. అవి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన బస్తాలే అని.. అయితే.. గడ్డకట్టడంతో తీసుకొచ్చి వాడుకుంటున్నామని సంబంధిత సిమెంట్ బట్టీ నిర్వాహకులు చెప్పినట్లు స్వయానా మండల ఇంజినీర్ సెలవిచ్చారు.

అక్రమార్కుల తానా..అధికారుల తందానా..

సిమెంట్ పట్టుబడిన ప్రతిసారి అది మండలంలోని సిమెంట్ కాదు అని, లేక గడ్డకట్టడంతోనే వేరే పనులకు వాడుకుంటున్నామని కల్లుబొల్లి మాటలు చెప్పడం పరిపాటిగా మారింది. దీనికి అధికారులు సైతం తానా అంటే.. తందాన అన్న చందంగా మారారు. వాస్తవంగా గడ్డకడితే ఏ పనికీ ఉపయోగపడదు. ఇటుకల తయారీకి మాత్రం ఎలా ఉపయోగపడిందన్నది ప్రశ్న. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇచ్చే సిమెంట్‌ను కర్నాటక రాష్ట్రానికి తరలించడం.. లేదా ప్రయివేటు వాటికి అమ్ముకోవడం.. తర్వాత ఆ సంచులు తెచ్చి ఇప్పటివరకు నిర్మించిన రోడ్లకు, భవనాలకు వాడుకున్నట్లు లెక్కలు రాయించుకోవడం నిత్యకృత్యం అయిందన్న విమర్శలు చిలమత్తూరు మండలంలో జోరందుకున్నాయి. ఇందుకు కొంతమంది స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు కూడా సహకరిస్తున్నట్లు తెలుస్తుంది. లేకుంటే ఇప్పటి వరకు ఎంత పని జరిగింది ? జరిగిన పనికి ఎన్ని బస్తాల సిమెంట్ ఉపయోగించారు ? ఇంక ఎంత నిల్వవుంది?.. అన్న సమాచారం స్థానిక సచివాలయం ఇంజినీర్ల వద్ద ఉంటుంది. వారి కళుగప్పి సిమెంట్ ఇలా తరలించడం కుదరదు. దీంతో వారి సహకారం కూడా ఉందన్న అనుమానం కలగక మానదు.

ఎక్కువ కాలం నిలువవుంచితే గడ్డకడుతుంది
మురళి, కోడూరు గ్రామ సర్పంచి

ఈ విశయంపై కోడూరు గ్రామ సర్పంచి మురళీని వివరణ కోరగా.. సిమెంట్‌ను ఎక్కువ కాలం నిలువవుంచితే గడ్డకడుతుంది. అసలే వర్షాకాలం. కొద్దిగా గడ్డలుకట్టగానే బట్టీవారికి ఇచ్చాం. అలాగే వదిలేస్తే వృథా అవుతుంది. బట్టీ వారు దానికి బదులు ఇటుకలు ఇస్తారు. కామన్ సర్వీస్ సెంటర్ వేగవంతం చేయాలని ఒత్తిడి ఉండటంతో వాటి నిర్మాణానికి బట్టీ వారి నుండి ఇటుకలు తీసుకుంటున్నాం. సక్రమంగా ఉన్న సిమెంట్‌ను రోడ్డు వేయడానికి ఉపయోగిస్తున్నాం. నాడునేడు పనులకు కూడా ఈ సిమెంట్ వాడుకుంటున్నారు. ఏదైనా ప్రభుత్వ కార్యక్రమమే కదా. అందుకే సహకరిస్తున్నాం.



బట్టీలో ఇటుకలు వేయడానికి ఉపయోగిస్తున్న ప్రభుత్వ సిమెంట్

ఇటుకల బట్టీల్లో దర్శనమిచ్చిన సిమెంట్ ఎవరిది?

ప్రయివేటు ఇటుక బట్టీల్లో దర్శనమిచ్చిన ఈ సిమెంట్ కోడూరు పంచాయతీలోని సిమెంట్ అని తెలిసింది. రోడ్లు వేయడానికి ఇచ్చిన సిమెంట్‌గా ఇంజినీర్లు గుర్తించారని తెలుస్తోంది. అయితే ఈ సిమెంట్ మొత్తం కోడూరు సర్పంచి ఆదీనంలో ఉందని ఇంజినీర్లు తెలిపారు. గడ్డకట్టడం వల్లే ఇటుకల బట్టీ వారికి ఇచ్చినట్లు సమాధానం ఇస్తున్నారు. గడ్డకట్టిన సిమెంట్ ఇటుక వేయడానికి ఎలా ఉపయోగపడుతుందన్నది ప్రశ్నార్థంగా మారింది.

ప్రజల సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ప్రజాశక్తి-పుట్లూరు



పుట్లూరులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఎవరెన్ని విమర్శలు చేసినా ప్రజల సంక్షేమమే పరమావధిగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు అందుతున్న పథకాలపై ఆరాతీశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సంక్షేమం కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంటే, ప్రతిపక్షాలు ఓర్చుకోలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రతినెలా సంక్షేమ పథకాలు క్రమం తప్పకుండా క్యాలెండర్ దగ్గర పెట్టుకుని మరీ ఇస్తుంటే కనపడవా.. అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాఘవరెడ్డి, ఎస్.గూడూరు ఎంపిటిసి భూమిరెడ్డి నాగార్జునరెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి సునీత, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, ఓబులేసు, జెసి రామాంజనేయులు, మండల కన్వీనర్ కందికాపుల శ్రీధర్‌రెడ్డి, ఎంపిడిఒ యోగానందరెడ్డి, తహశీల్దార్ సుమతి, ట్రాన్స్ కో ఎఇ విజయుడు, ఇఒఆర్‌డి ఆనందప్రసాద్, ఎంఇఒ శ్రీదేవి, ఎఒ కాత్యాయని, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికె సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి

వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-కణేకల్లు



వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో పాల్గొన్న అధికారులు, రైతులు, ఆర్‌బికె సిబ్బంది

రైతు భరోసా సిబ్బంది రైతులకు అందుబాటులో ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలని వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పంటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను ఎప్పటికప్పుడు రైతులకు వివరిస్తూ ఉండాలన్నారు. రైతులకు అవసరమైన మేరకు ఎరువులు, విత్తనాలను ముందస్తుగా గుర్తించి అందుబాటులో ఉంచాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి కొనుగోలు 20వేల మెట్రిక్ టన్నులు అవసరమవుతుందని సూచించారు. స్థానిక వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పప్పుశనగ 6700 (హెక్టార్లలో), మొక్కజొన్న 160, పొద్దు తిరుగుడు 140 హెక్టార్లలో సాగులో ఉందన్నారు. క్రాప్ బీమా 2020-21 సంవత్సరానికి సంబంధించి ఆధార్ కార్డు తప్పిదాల వల్ల 92 మంది రైతులకు రూ.23 లక్షల చెల్లింపు కోసం నివేదికలు పంపినట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్‌లో వేదవతి నదీ ప్రవాహానికి ముంపు.కు గురైన పంటల నష్టం నివేదికను ప్రభుత్వానికి పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పీడీ శ్రీనివాసులు, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కనకదాస జయంతి

రాయదుర్గం : సమాజంలోని అసమానతలు రూపు మాపాలని కవిత్వాల ద్వారా గొప్ప సందేశాలు అందించిన మహనీయుడు భక్త కనకదాస అని టిడిపి పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు కొనియాడారు. కనకదాస జయంతి స్థానిక టిడిపి కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ జ్యోతి, మాజీ కౌన్సిలర్లు భారతి, తిప్పేస్వామి, సిద్ధన్న, కరెన్న, యల్లప్ప, నాగరాజు, తిప్పేస్వామి, ఎస్సీ సెల్ మల్లి, మైనార్టీ సెల్ అబ్దుల్ గఫూర్, వెంకటేశులు, షమీవుల్లా, తెలుగు యువత రమేష్, తిప్పేస్వామి, సత్తి, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

గుత్తి : సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరును వేయాలని ఎంపిడిఒ అమృతరాజ్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని బసినేపల్లి గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాన్నిఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న మోడీ..గో బ్యాక్



టవర్‌క్లాక్ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలి

కళ్లకు గంతలు కట్టుకుని సిపిఎం నాయకుల నిరసన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిధులు తదితరాలు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్రంలో పర్యటించే నైతికహక్కు లేదని సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్టణం పర్యటనను వ్యతిరేకిస్తూ, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరించరాదని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ సర్కిల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం ఎదుట కళ్లకు గంతలు కట్టుకుని శుక్రవారం నిరసన తెలిపారు. తొలుత టవర్ క్లాక్ వద్ద ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ పట్ల తీవ్ర వివక్ష చూపుతున్నాడని ధ్వజమెత్తారు. రాష్ట్ర విభజన సందర్భంగా బిజెపి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని నమ్మించి దగా చేశాడని విమర్శించారు. దేశాన్ని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు కంకణబద్ధులై మోదీ ప్రభుత్వం సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేటీకరిస్తోందని తెలిపారు. బిఎస్‌ఎన్ఎల్, ఎల్ఐసి, బ్యాంకింగ్, విమానయానం, రైల్వే, ఓడరేవులు ప్రయివేటీకరించారని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరించేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. అందులో భాగంగానే మోడీ విశాఖలో పర్యటిస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మోడీకి మోకరిల్లి రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ఎద్దేవా చేశారు. అక్రమ సంపాదన కేసులో జైలుకు వెళ్లాల్సి ఉంటుందనే భయంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మోదీ విధానాలను తూచా తప్పకుండా బిజెపి పాలిత ప్రభుత్వాల కంటే ముందుగా స్పందించి సంస్కరణలు అమలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. సిపిఎం నగర నాయకులు వెంకటనారాయణ, వలి మాట్లాడుతూ విధానాలు మార్చుకోకపోతే చంద్రబాబుకు పట్టిన గతే జగన్‌కు పడుతుందని హెచ్చరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణను వ్యతిరేకించి ప్రజా ఉద్యమాలకు ప్రభుత్వం పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముస్కిన్, మసూద్, బాబు, ఇస్మాయిల్, ఎర్రిస్వామి, లక్ష్మినారాయణ, జిందాద్, రాజు, ప్రసాద్, ఎన్టీఆర్ శీన, శివ, బాలక్రిష్ణ, నూరుల్లా, సూర్యచంద్ర యాదవ్, రామాంజినేయులు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిధులు ఇవ్వని ప్రధాని రాష్ట్ర పర్యటన ఎందుకు ?


సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

నష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ తదితరాలు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో పర్యటించడం ప్రజలను దగా చేయడమే అవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్టణం పర్యటను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 సెక్షన్ 46 (2)లో రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు తగిన ప్రయోజనాలు, ప్రోత్సాహకాలను అభివృద్ధి ప్యాకేజీ రూపంలో ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సెక్షన్ 46 (3)లో కేంద్ర ప్రభుత్వం, ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీని పరిగణలోకి తీసుకుంటుందన్నారు. ప్రత్యేకించి రాయలసీమ, ఉత్తర కోస్తా జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తుందన్నారు. వీటిని ఏమాత్రం అమలుచేయని బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ కింద రూ.15 వేల కోట్లు సహాయం ఇస్తామని ఇవ్వలేదన్నారు. జిల్లాకు రూ.50 కోట్లు చొప్పున మూడు సంవత్సరాలు ఇచ్చి నిలిపివేశారన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయానికి నిధులు ఇవ్వడం లేదన్నారు. జాతీయ సంస్థలు నాసెన్, బెల్, ఎయిర్‌బస్ వంటివి శంకుస్థాపనలకే పరిమితం చేశారని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర విభజన హామీలు అమలుచేయాలని, తరువాతనే రాష్ట్రంలో పర్యటించాలని ప్రధానికి సూచించారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరించడం మానుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మోడీకి మోకరిల్లే చర్యలు వీడాలన్నారు.

బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఓతూరు పరమేష్

ప్రజాశక్తి-గుంతకల్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఓతూరు పరమేష్

ఇంటర్, డిగ్రీ కళాశాల అనుబంధంగా పట్టణంలో బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని హంపిరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణానికి గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థినులు ఇంటర్, డిగ్రీ విద్యను అభ్యసించడానికి వస్తున్నారన్నారు. ఇందులో పేద, మధ్య తరగతి వెనకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థినులు అధికంగా ఉన్నారన్నారు. వారందరూ వసతి గృహం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సౌకర్యార్థం వసతి గృహం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భీమలింగ, సాయికుమార్, వెంకటేష్, అనీఫ్, శంకర్‌రెడ్డి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందుల దుకాణం ప్రారంభం

నార్పల : రైతునేస్తం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పురుగు, ఎరువుల మందుల దుకాణాన్ని వ్యవసాయ శాఖ జెడి చంద్రానాయక్, ఎడిహెచ్ నరసింహారావు శ్యామ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతునేస్తం ప్రతినిధులు మాట్లాడుతూ మండలంలోని రైతులకు అన్నిరకాల ఎరువులు, పురుగుల మందులు సరసమైన ధరలకే అందించేందుకు ఈ దుకాణాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో భవిష్యత్తులో ఈ ఫర్టిలైజర్స్‌ను మరింత ఎక్కువగా విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపిపి నాగేశ్వరరావు, ఎంఎస్‌ఎంఇ రాష్ట్ర డైరెక్టర్ రఘునాథరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, సొసైటీ ఛైర్మన్ లోకనాథ్‌రెడ్డి, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఇక్రిషాట్ అనిల్‌కుమార్, బిఒటి రామచంద్ర, ఆడిటర్ సుదీర్‌బాబు, ఎస్సై వెంకటప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉంతకల్లులో కుటుంబం ఆత్మహత్యాయత్నం

కుటుంబ తగాదాలే కారణం..!

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని ఉంతకల్ గ్రామంలో ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గ్రామానికి చెందిన కళ్లుహోల సలీంబాషా, భార్య బాల సేకన్‌బి, కుమారుడు మన్సూర్‌బాషా శుక్రవారం ఉదయం పురుగుల మందు తాగారు. అపస్మారక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు వెంటనే 108 ద్వారా స్థానిక ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు బళ్లారి తరలించినట్లు మరో కుమారుడు అనీఫ్‌బాషా తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు. కాగా కుటుంబ తగాదాలే కుటుంబం ఆత్మహత్యాయత్నానికి కారణమని తెలుస్తోంది. సలీంబాషా కుటుంబం చికెన్ సెంటర్‌ను నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ఉరవకొండ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విడపనకల్లు వైస్ ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గడేకల్ గ్రామ సచివాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గడేకల్ మాజీ సర్పంచులు కరణం భీమరెడ్డి, మేకల పంపాపతి, మండల గ్రంథాలయ అధికారి మీనుగ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్‌బాషా, సోమయ్య, సురేష్‌బాబు, సర్పంచి సుశీల ఉమాశంకర్, ఉపసర్పంచి పార్వతి, ఎంపిటిసి ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.

వికె.సుధీర్‌రెడ్డికి నివాళి

గుత్తి : గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు వీకే.సుధీర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం గేట్స్ కళాశాల యాజమాన్యం హరితహారం అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గేట్స్ కళాశాల నుంచి గుత్తి వరకు రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వీకే.పద్మావతమ్మ, ప్రిన్సిపల్ అరవింద్, సీఐ ఎం.వెంకటరామిరెడ్డి, వైసిపి పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా, నాయకులు బేడల వెంకటరాముడు, బి.రమేష్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధి విరుపాక్షి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

'నాడు-నేడు'తో పాఠశాలకు మహర్దశ

బెలుగుప్ప : నాడు-నేడు పనులతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు మహర్దశ పట్టిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంకంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు రెండవదశలో భాగంగా రూ.25 లక్షలతో చేపట్టిన ఆదనపు భవనాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, గ్రామ సర్పంచి రుద్రానంద, నాయకులు త్రిలోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిపి వీరన్న, ప్రధానోపాధ్యాయులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి జగనన్న కాలనీల్లో జనసేన నాయకుల పర్యటన

నార్పల : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ఈనెల 12, 13, 14వ తేదీల్లో మండలవ్యాప్తంగా జగనన్న కాలనీల్లో పర్యటించి సమస్యలను గురించడంతోపాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆ పార్టీ మండల నాయకులు గంజికుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్, నారాయణస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కొన్ని ప్రాంతాల్లో నివాసాలకు ఏ మాత్రం యోగ్యం కాని ఇళ్ల స్థలాలను జగనన్న కాలనీల పేరుతో ఇచ్చారన్నారు. ఆయా కాలనీల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించనున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ గుత్తి 6వ అదనపు జడ్జిగారి కోర్టులో
I.A.No.682/2022 I.A.1037/2019 O.S.No.14/2014
Between:
1.వి.ఆర్. విగ్నేశ్వరరెడ్డి
2.కె.చంద్రశేఖరరెడ్డి ...అర్జీదారులు/వాదులు
V/s
జి.పి. హేమకోటిరెడ్డి మరియు ఇతరులు ...రెస్పాండెంట్సు/ప్రతివాదులు

R12) జి.పి.సుధాకర్‌రెడ్డి S/o జి.పి. కేశవరెడ్డి, డోర్‌నెం.22/243, పాతగుంతకల్లు, గుంతకల్లు.
R25) జె.చంద్రావతి W/o జె.శివప్రసాద్, డోర్‌నెం.26-4-2735, హిందూపురం.
R32) డి.బాలహుస్సేన్ S/o షేక్‌షావలి, గుంతకల్లు.
R34) ఎస్.ఎల్.ఏ. అహ్మద్ హుస్సేన్ S/o ఎస్.కె. బడే సాహెబ్, డోర్‌నెం.7/327, గుత్తి టౌన్.
R46) తులసమ్మ W/o ఆదినారాయణ, డోర్‌నెం.5/872, అనంతపురం.
R47) ఎం.సుభద్ర W/o ఎం.జగన్నాథ్, డోర్‌నెం.5/599, అనంతపురం.
R49) కె.వీరభద్రయ్య S/o కె.వీరేశయ్య, డోర్‌నెం.20/197, గుంతకల్లు.
R53) ఎస్.కోటప్ప S/o ఎస్.కేశప్ప, డోర్‌నెం.20/126, గుంతకల్లు.
R54) ఎస్.మునీర్ అహ్మద్ S/o లేట్ బషీర్ అహ్మద్, డోర్‌నెం.612/56-సి, గుంతకల్లు.
R56) బి.లక్ష్మీనారాయణ S/o బి.సుంకప్ప, డోర్‌నెం.17/1145-సి10, గుంతకల్లు.
R59) జమృత్‌బేగం W/o ఎస్.ఎం.బాష, డోర్‌నెం.20/1989, గుంతకల్లు.
R61) సుంకమ్మ W/o రామాంజినేయులు, డోర్‌నెం.20/1999, నాగసముద్రం గ్రామం, గుంతకల్లు మండలం.
R63) యు.ఎం.శ్రీనివాసులు S/o వుప్పర చిన్ననరసయ్య, డోర్‌నెం.12/694, గుంతకల్లు.
R72) ఎస్.కె. ఆఫీజా బేగం W/o కె.మహమ్మద్‌గౌస్, డోర్‌నెం.627-ఎ, గుంతకల్లు.
R76) పి.మీనాక్షి W/o పి.శ్రీధర్, డోర్‌నెం.4/111, గుంతకల్లు.
R79) పి.వి.సుకన్య W/o పి.వి.మురళీక్రిష్ణ, డోర్‌నెం.4/343-ఎ1, గుంతకల్లు.
R81) కాజీపురం బసవరాజు S/o క్రిష్ణరెడ్డి, డోర్‌నెం.21/150ఎ, గుంతకల్లు.
R82) ఎస్.రెహనాబేగం W/o ఇస్మాయిల్, డోర్‌నెం.3/551, గుంతకల్లు.
R84) ఎస్.ఇస్మాయిల్, S/o Late హుస్సేన్‌పీరా, డోర్‌నెం.16/183, గుంతకల్లు.
R91) ఎస్.జహరాబి, W/o జలలుద్దీన్, డోర్‌నెం.4/435ఎ, గుంతకల్లు.
R92) వై.బి.నరసింహాచారి, S/o వై.ఎల్.నరసింహాచారి డోర్‌నెం.12/625, గుంతకల్లు.
R98) సి.దేవిక, W/o రామచంద్ర, డోర్‌నెం.13/10, గుంతకల్లు.
R102) ఎస్.శ్రీలక్ష్మి W/o శ్రీశైలం రాజ్‌కుమార్, డోర్‌నెం.1/99-ఎఫ్, పోలీసు క్వాటర్స్, గుత్తి ఆర్.ఎస్.
R113) రామనాయుడు S/o నాగన్న, డోర్‌నెం.28/767-1, అనంతపురం టౌను.
R118) ఎస్.గంగాధర్ S/o ఎస్.రాములు, డోర్‌నెం.28-4-835-బి, మధురానగర్, 3వక్రాస్, అనంతపురం టౌను.
R126) పి.మహబూబ్ బాష S/o పి.హుస్సేన్, డోర్‌నెం.18/9-యు, గుంతకల్లు.
R127) పి.ఎస్.ప్రసాద్ S/o పి.నాగభూషణం, డోర్‌నెం.17/398-ఎ, గుంతకల్లు.
R135) ఎల్.ఓబిలేసు C/o బి.శ్రీనివాసులు, డోర్‌నెం.13/617, తాడిపత్రి టౌన్.

పై కనబరచిన రెస్పాండెంట్సు/ప్రతివాదులకు నోటీసు ఏమనగా మీపై అర్జీదారులు/వాదులు ఐ.ఎ.1037/2019, ఐ.ఎ.682/2022 అర్జీలు దాఖలు చేయడమైనది. సదరి అర్జీలందు మీ యొక్క హాజరు నిమిత్తము 21-11-2022వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరి రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరుకావలెను. లేనియెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించెదరు

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

P.Ramalingaiah, Advocate
Anantapuramu.
S.Jakeer Hussain, Advocate
Gooty.

రాష్ట్రంలో పర్యటించే హక్కు మోడీకి లేదు..

సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు


శింగనమలలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

విభజన హామీలను విస్మరించడంతోపాటు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వని ప్రధాని మోడీకి రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ అన్నారు. ఈమేరకు మోడీ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలకు నిధులివ్వకుండా తీవ్ర అన్యాయం చేసిన ప్రధాని మోడీ రాష్ట్రంలో పర్యటించడం వల్ల ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 సెక్షన్ 46(2) రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు తగిన ప్రయోజనాలు, ప్రోత్సాహకులు, అభివృద్ధి ప్యాకేజీని తుంగలో తొక్కారన్నారు. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తర కోస్తా జిల్లాల అభివృద్ధికి ప్రోత్సాహకాలు శూన్యమన్నారు. విభజన చట్టం ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన కేంద్రీయ విశ్వవిద్యాలయానికి 499 ఎకరాలు భూమిని 2015లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అప్పగించిందన్నారు. అయితే ఇప్పటివరకు కేవలం ప్రహరీకి మాత్రమే పరిమితమైందన్నారు. అలాగే పెనుగొండ ప్రాంతంలో 2015లో శంకుస్థాపన చేసిన బెల్ పరిశ్రమ ఊసే లేకుండా పోయిందన్నారు. జిల్లాలో ఎయిమ్స్ సలహా వైద్య కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మంగళగిరికి తరలించారన్నారు. కడపలో సీమైల్ కంపెనీతో భారీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు నిలిపివేసి రాయలసీమ యువతను మోసం చేసిందన్నారు. అలాగే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా మోడీ స్పందించి రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రిస్వామి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సూర్యప్రకాష్, వెంకటనారాయణ, రాజు, సుంకన్న, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ పట్టణంలోని వినాయక కూడలిలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సి ఉండగా పట్టించుకోలేదన్నారు. అలాగే విశాఖలో రైల్వేజోన్, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, అనంతపురంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందన్నారు.


గుత్తిలో నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

ఆంధ్రుల ఆత్మగౌరవానికి తలవొంపులు తెచ్చి రాష్ట్రానికి అన్యాయం తలపెట్టిన ప్రధానమంత్రి రాష్ట్ర పర్యటనను వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, చేనేత కార్మిక సంఘం నాయకులు మధు, సిపిఐ నాయకులు దుర్గప్ప, నరసింహులు, గురుస్వామి, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించడాన్ని నిరసిస్తూ శుక్రవారం గుత్తిలో వామపక్షాల ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.నిర్మల, మండల కార్యదర్శి బి.రామకష్ణ, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, రైతు సంఘం నాయకుడు మక్బూల్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందడుగు..

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం


ఆజాద్‌కు నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

దేశంలో విద్యారంగానికి అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని సిఎం జగన్ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అబుల్ కలాం ఆజాద్ కీలకపాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా క్విట్ ఇండియా వంటి అనేక ఉద్యమాల్లో పాల్గొని దాదాపు పదేళ్ల జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు.

అనంతపురం : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ పరిధిలోని కాట్నేకాలువ ప్రభుత్వ పాఠశాలలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.గోపాల్, ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ వ్యవస్థాపకులు సుంకర రమేష్, ఆశ్రయ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అబుల్ కలాం విద్యకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.షేక్షావలి, వై.పద్మావతి, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ ప్రధాన కార్యదర్శి జి.నందిత, స్వప్న, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఆదిలక్ష్మి అధ్యక్షతన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రిగా కలాం చేసిన సేవలు మరువలేనివన్నారు.

ఉరవకొండ : భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వైసిపి ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరి బోర్డు ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి చందాచంద్రమ్మ, జెడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు, ఉప సర్పంచ్ వన్నప్ప, పిఏసిఎస్ ఛైర్మన్ వడ్ల షేక్షావలి, కో అప్షన్ మెంబర్ పామిడి సలీమ్, మద్దికెర అన్వర్, ఎంఎ జిలాన్, జాకీర్, అసీఫ్, హుస్సేన్, వడ్ల సలీమ్, షంశు, మాజీ ఎంపిపి ఎసి ఎర్రిస్వామి, బసవరాజు, ఉలిగప్ప, పంచాయతీ ఇఒ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లు..పేదలకు కన్నీళ్లు..:జనసేన

అనంతపురం : జగనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లుగా మారాయని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12, 13, 14వ తేదీల్లో 'జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జగనన్న కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరామ్‌రెడ్డి, అంకె ఈశ్వరయ్య, రాయలసీమ ప్రాంతీయ మహిళా కమిటీ సభ్యులు పసుపులేటి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అమర్నాథ్‌రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు 'దేగల'

శింగనమల : జిల్లా పర్యటనకు వచ్చిన టిడిపి రాయలసీమ ఇన్‌ఛార్జి, మాజీమంత్రి అమర్నాథ్‌రెడ్డిని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి శుక్రవారం కలిశారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించినట్లు దేగల తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు విజయ్‌కుమార్, పెద్ద నాగముని, నాగరాజు, నరేంద్రయాదవ్, చంద్రాయుడు, చిరంజీవి, సుదర్శన్‌నాయక్, దాల్ వీరనారాయణ, ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ స్టార్ కిడ్స్ కార్యక్రమం

అనంతపురం : నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న శ్రీచైతన్య ఎటిపి-8 పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రీ ప్రైమరీ స్టార్ కిడ్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఎజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14న భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టం అన్నారు. కావున ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నేత్రావతి, డీన్ అరుణ్‌కిరణ్, కోఆర్డినేటర్ తిరుమలేష్, ప్రైమరీ ఇన్‌ఛార్జి దేవీకృప రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాలు ఉండకూడదు..

అనంతపురం : జిల్లాలో మాతా, శిశు మరణాలు ఉండకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.విశ్వనాథయ్య వైద్యసిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ భవనంలో మాతా-శిశుమరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సూచనల ప్రకారం సురక్షిత మాతృత్వం, నవజాత శిశువు సంరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారిణి డా.సుజాత, ప్రభుత్వ గైనకాలజిస్ట్ డాక్టర్లు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, హర్ష, మనోజ్, ఇందిర, ఈరమ్మ, పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం

బ్రహ్మసముద్రం : మండల పరిధిలోని వేపులపర్తి గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయంలో శుక్రవారం వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రాజేంద్రబాబు మాట్లాడుతూ గతేడాది నుంచి ఇప్పటి వరకూ రూ.40కోట్ల వ్యాపార అభివృద్ధిని సాధించినట్లు తెలిపారు. అత్యంత వేగంగా పురోగతి సాధిస్తున్న వేపులపర్తి శాఖకు సహకరించిన ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడిట్ ఆఫీసర్ రాఘవేంద్రరాజు, ఫీల్డ్ ఆఫీసర్ భైరవనాథ్ జాదవ్, అసిస్టెంట్ మేనేజర్ శరత్, క్యాషియర్ రామకృష్ణ, శ్రీకాంత్, క్లర్క్ శ్రీకాంత్, రమేష్, సిబ్బంది ఈశ్వర, కొల్లాపురి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Prl.Junior Civil Judge: Ananthapuramu
O.S.No.1240/2021
Between:
S.Punyavathi ...Plaintiff
And
P.Chandra (died) by L.Rs
1.P.Rohini 2.P.Mythri ...Defendents

Notice to Defendent No.1&2
D1:. P.Rohini W/o Kesava, D/o P.Chandra, R/at D.No.510, Anumpalli Village, Pamidi Mandal.
D2:. P.Mythri D/o P.Chandra C/o P.Rohini, R/at D.No.510, Anumpalli Village, Pamidi Mandal.
(D2 is Minor by guardian sister P.Rohini D-1)

పై నెంబరు కేసులో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తం తేది:15-12-2022వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

K.Ramachandra Reddy
Advocate, Anantapuramu.

In the Court of the Junior Civil Judge: Gooty
E.P.No.90/2019 in O.S.No.75/2019
Between:
D.Venkata Ramana ...Petitioner/D.Hr
And
V.Shankar Babu ...Respondent/J.Dr

Notice to J.Dr
To,
V.Shankar Babu S/o Yarranna, Khalasi Engineering Department, Employee No.24511070142, S.B. of FM/TM/RU, Shop Supt, S.C. Railways, Guntakal, R/of D.No.3/139, Near Z.P.H. School, Gooty R.S. Gooty Mandal, Anantapuramu Dist.

పై నెంబరు కేసులో జె.డిఆర్ అయిన మీ హాజరు నిమిత్తం తేది:02-12-2022వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

టి.ధనుంజయ, డి.హెచ్ఆర్ వకీలు
గుత్తి.

డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని వినతి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్


ఎంపిడిఒ రంగారావుకు వినతిపత్రం సమర్పిస్తున్న డప్పు కళాకారుల సంఘం నాయకులు

డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డప్పు కళాకారుల సంఘం నాయకులు మండల అభివృద్ధి అధికారి రంగారావుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల సంఘం నాయకులు నాగరాజు మాట్లాడుతూ అర్హులైన డప్పు కళాకారులకు పింఛన్లు, గుర్తింపు కార్డులు, రూ.7500 భ్రుతి, నిత్యావసర సరుకులు, డప్పులు, డ్రస్సు, గజ్జలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం నాగరాజు, సిపిఎం నాయకులు జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge: Dharmavaram
I.P.No.16/2020
Between:
Gooty Bhaskar ...Petitioner
And
Chintha Janardhan and Others ...Respondents

Notice to Responden No.1,2,3,4,5,6 and 9
R1: Chintha Janardhan S/o Sathyamaiah, R/at Opp: Municipal School, Jogonikunta, Dharmavaram.
R2: Bandi Nagaraju R/at Backside Parameswari Theatre, Dharmavaram.
R3: Saddala Ajay R/at Lakshmi Bakery, Opp:RTC Bus Stand, Dharmavaram.
R4: Gantapara Ranga R/at C/o Gantapara Foot Wear, Opp:RTC Bus Stand, Dharmavaram.
R5: Durga Prasad S/o Sreenivasulu R/at Opp:Thondamala Ravi House, Lonikota, Dharmavaram.
R6: Gooty Venkatesu S/o Papanna, R/at Lians Eye Hospital Back side, Erraguntla, LCK Puram, Dharmavaram.
R9: Ranganayakulu C/o Cheran Sai Electricals, Opp: Madina Maszid, Dharmavaram.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్సు అయిన మీ హాజరు నిమిత్తం తేది:18-11-2022వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

M.P. Subba Rao, A.Abdul Sab
Advocates, Dharmavaramu.

ఆర్డీటీ ఆధ్వర్యంలో జూడో టోర్నమెంట్

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ ఆధ్వర్యంలో శుక్రవారం జూడో లీగ్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈపోటీలను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు అంకిరెడ్డి, ఆర్డీటీ గ్రాస్ రూట్ కోఆర్డినేటర్ ఓబులేష్, ఎస్‌డబ్ల్యూ హాస్టల్ వార్డెన్ రాములునాయక్, జూడో అసోసియేషన్ రాష్ట్ర సీఈవో బాబు, ప్రారంభించారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

గుత్తి : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు బోధించాలని డిప్యూటీ డిఇఒ శంకర్‌ప్రసాద్ సూచించారు. శుక్రవారం మండలంలోని తొండపాడు గ్రామంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం స్వర్ణ లత, ఉపాధ్యాయులు శ్రీధర్ గౌడ్, శ్రీదేవి, శేషయ్య, రంగస్వామి, వేణుగోపాల్ శ్రీనివాసరావు, సిపి కాశీనాథ్, సిఆర్పి లలిత తదితరులు పాల్గొన్నారు.

Kalyandurgam Municipality
e-procurement Tender notice
Tender notice no.10/2022-23 & 34/2022-23, Various Grants

Name of scheme	15th FC, MPLADS, SWM and GGMP
No.of Works	24 Nos
Works	BT & CC Roads, Drains, Toilet, Drilling of Bore Well etc.
Total Estimated Amount	83.98 lak
Name and Address of Concerned Officer	Municipal Commissioner, Kalyanadurgam Municipality, Kalyandurgam. (Further Details can been seen @ e-procurement market place at www.tender.eprocurement.gov.in)

నేరాలు ఘోరాలు

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు రైతులు మృతి


మృతిచెందిన బ్రహ్మనందరెడ్డి, వీరప్ప

కణేకల్లు : మండల పరిధిలోని కలేకుర్తి అంబాపురం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు వేర్వేరుగా జరిగిన ప్రమాదాల్లో శుక్రవారం మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అంబాపురం గ్రామానికి చెందిన రైతు బ్రహ్మానందరెడ్డి (48) జక్కలోడికి గ్రామంలో ఉన్న తన పొలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఇందులో భాగంగా విద్యుత్ మరమ్మతు చేస్తున్న సందర్భంలో ప్రమాదానికి గురై మృతిచెందినట్లు తెలిపారు. కల్వకుర్తి గ్రామానికి చెందిన రైతు బోయ గెంజిగప్ప గారి వీరప్ప (58) గ్రామ శివారులో కాలువ గట్టుకు ఇరువైపులా రెండెకరాల పొలం ఉంది. ఇందులో ఎకరంలో పత్తి, మరో ఎకరంలో వరి పంట సాగు చేశాడు. పత్తి పంట పొలంలో పనులు చేసుకుని గట్టు వైపు ఉన్న వరి పంటకు నీరు పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించినట్లు స్థానికులు తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి


విరూపాక్షిరెడ్డి (పాతచిత్రం)

బెలుగుప్ప : బోర్‌వెల్ లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం మండలంలోని తిరిగిగుండ్లపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి భార్య లక్ష్మీదేవి, బంధువులు తెలిపిన వివరాల మేరకు... నాగి రెడ్డిపల్లి చెందిన విరూపాక్షిరెడ్డి (67) గుండ్లపల్లికి వెళ్లి సొంత పని చూసుకుని తిరిగి వస్తుండగా తిరిగిగుండ్లపల్లి హైవే బ్రిడ్జి వద్దకు రాగానే కళ్యాణదుర్గం నుంచి వచ్చిన బోర్‌వెల్ వాహనం వెనుక నుంచి ఢీకొంది. దీంతో విరూపాక్షిరెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై రామకృష్ణయ్య ప్రమాదం కారణమైన బోర్‌వెల్ వాహనంతోపాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నాడు. తర్వాత కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో మృతుడి భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తిపై కత్తితో దాడి

బొమ్మనహాల్ : మండలంలోని అరేసముద్రం గ్రామానికి చెందిన పల్లె పవన్‌ను అదే గ్రామానికి చెందిన పాల్తూరు మోహన్‌బాబు కత్తితో గొంతు కోశాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం ఉదయం గజ గౌరీ మహోత్సవం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో పల్లె పవన్ ఉండగా మోహన్‌బాబు ఒక్కసారిగా కత్తితో గొంతు కోశాడు. గమనించిన స్థానికులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు. కాగా సురేష్‌కు, మోహన్‌బాబుకు కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలోనే గజగౌరీ ఉత్సవాన్ని ఆసరా చేసుకున్న మోహన్‌బాబు, సురేష్‌పై ఒక్కసారిగా దాడి చేసినట్లు తెలిపారు. ఉత్సవంలో ఘటన జరగడంతో ప్రజలు, భక్తులు ఉలిక్కిపడ్డారు.

తృటిలో తప్పిన పెనుప్రమాదం

ఉరవకొండ : విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో శుక్రవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. పాల్తూరు గ్రామంలోని బళ్లారికి వెళ్లే రహదారిపై 11 కేవి విద్యుత్ తీగలు ఉన్నఫలంగా తెగి కిందపడ్డాయి. ఆ సమయంలో బళ్లారికి వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఉన్నారు. అయితే విద్యుత్ తీగ తెగి పడడం చూసి ప్రయాణికులు, స్థానికులు అప్రమత్తమై పరుగులు తీశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఇటీవలే ఇదే గ్రామానికి సమీపంలో బొమ్మనహాల్ మండలం దర్గాహోన్నూరులో విద్యుత్ తీగలు తెగిపడి ఐదుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరగడంతో పాల్తూరు గ్రామస్థులు ఆ దుర్ఘటనను గుర్తు చేసుకుంటూ అక్కడి నుంచి దూరంగా వెళ్లిపోయారు.

మద్దతు ధరతో వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించాలి

బుక్కరాయసముద్రం : రైతులు పండించిన పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరతో విక్రయించాలని ఎంపిపి దాసరి సునీత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధర లేనప్పుడు మార్కుఫెడ్ ద్వారా మొక్కజొన్నను రూ.1960, వేరుశెనగ ను రూ.5850తో రైతు భరోసాకేంద్రాల ద్వారా అమ్ముకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షులు పెద్ద కొండయ్య, జడ్పిటిసి నీలం భాస్కర్, వ్యవసాయ అధికారి శ్యామసుందర్‌రెడ్డి, మార్కుఫెడ్ మేనేజర్ పిన్నేశ్వరి, ఆలూరి రమణారెడ్డి, రేకులకుంట లక్ష్మీనారాయణ, చదుళ్ల సర్పంచి శ్రీనివాసరెడ్డి, కొర్రపాడు ఉప సర్పంచి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్ విడుదల


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం : జిల్లాకేంద్రంలోని సహకార కేంద్ర బ్యాంకులో 69వ అఖిలభారత సహకార వారోత్సవాల పోస్టర్‌ను బ్యాంకు ఛైర్‌పర్సన్ ఎం.లిఖిత, సీఈఓ రాంప్రసాద్ శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సురేఖారాణి, డిప్యూటీ జనరల్ మేనేజర్ బాబు, ఒఎస్‌డి దినేష్‌కుమార్, రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ శ్రీనివాసులు, బ్యాంకు సిబ్బంది, మేనేజర్ అనంత పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

కేశేపల్లి పాఠశాలలో ఎంఇఒ విచారణ

నార్పల : మండల పరిధిలోని కేశేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు దాడి చేసుకున్న ఘటనపై మండల విద్యాధికారి కృష్ణయ్య శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఉదయం పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. కాగా పాఠశాలను జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపిపి నాగేశ్వర్‌రావు పరిశీలించారు. ఇందులో భాగంగా ఘటనపై విద్యార్థులతోపాటు ప్రధానోపాధ్యాయురాలు శోభారాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థుల పట్ల అసభ్యంగా ఎవరు ప్రవర్తించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

దళితులకు శ్మశాన వాటికలు ఏర్పాటుచేయాలని వినతి

కుందుర్పి : మండల పరిధిలోనే నిజవల్లి, ఎన్.వెంకటంపల్లి, సీగలపల్లి, కుందుర్పి తదితర ప్రాంతాలో దళితులకు శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు వై.హెచ్.రామాంజనేయులు కోరాడు. ఈమేరకు శుక్రవారం డిప్యూటీ ట్రైన్ కలెక్టర్ నాగజ్యోతికి వినతిపత్రం సమర్పించారు. దళితులకు శ్మశాన వాటికలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై గతంలో ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి దళితులకు శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.వెంకటంపల్లి, శీగలపల్లి, కుందుర్పి గ్రామాల దళితులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బెలుగుప్ప : ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తోందని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామసాగును గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడంతోపాటు అందుతున్న పథకాలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, జడ్పిటిసి మమత భర్త రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ శివలింగప్ప, కన్వీనర్ శ్రీనివాసులు, ఆవులన్న సింగిల్ విండో డైరెక్టర్ జి.శ్రీనివాసులు, నాయకులు తిమ్మారెడ్డి, బాబురెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, కేశవరెడ్డి, గోవిందరెడ్డి, తిమ్మారెడ్డి, కరుణాకర్, రుద్రానంద, తదితరులు పాల్గొన్నారు.